

అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 336 | వరంగల్ | శుక్రవారం, 16 అక్టోబర్ 2026 | పేజీలు: 05

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

రేవంత్ రెడ్డికి విద్యుత్‌పై విజన్ లేదు


వ్యవసాయంపై అవగాహన లేదు

కేసీఆర్ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరా

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

3



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం పరకాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్ రంగంపై స్పష్టమైన విజన్ లేదని, వ్యవసాయంపై కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. ఒకవైపు కరెంటు కోతలు, మరోవైపు విద్యుత్ బిల్లుల భారంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతోపాటు పరకాల నియోజక వర్గంలో సంగెం మండలంలోని నల్లబెల్లి, గవిచర్ల, దామెర మండలంలోని ఊరుగొండ, కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ, పరకాల మండలంలోని నాగారం, నడికుడ మండలంలోని వరికోల్ ప్రాంతాల్లో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. చెక్‌డ్యాంల నిర్మాణంతో సాగునీటి వసతుల మెరుగుదలకు కృషి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహిస్తే, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంటలు వేయవద్దనే పరిస్థితులను కల్పిస్తోందని విమర్శించారు.

- అక్షరశక్తి, పరకాల

ఎన్ఐటీ వరంగల్‌లో పీఎం వికాస్



- పీఎం వికాస్ పథకం కింద ఉచితంగా కోర్సులు
- మైనారిటీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ
- పదో తరగతి ఆపై చదివిన వారికి అవకాశం
- టెక్నీషియన్ సీఎన్‌సీ మెషిన్స్(మిల్లింగ్ అండ్ లేత్), జూనియర్ డిజైనర్ క్యాడ్ క్యామ్, జూనియర్ టెక్నీషియన్ వెల్డింగ్, టెక్నీషియన్ మల్టీ స్కిల్, కన్స్యూమబుల్ డ్యూరబుల్‌లో శిక్షణ
- 600 మందికి ప్రవేశాలు.. నెలకు రూ.1,000 స్టైపెండ్
- నిట్‌లోనే హాస్టల్, భోజనం ఉచితం..
- ఉద్యోగ, స్వయం ఉపాధికి ప్రోత్సాహం

5





రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ సమస్యలు

- ప్రజలకు తప్పని తిప్పలు
- రెండు రోజులుగా నిలిచిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ..
- స్లాట్ల బుకింగ్‌లోనూ ఇబ్బందులు

4

పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి



అక్షరశక్తి, వరంగల్: పె ద్దవంగర మండలం LB తండా కి చెందిన BRS పార్టీ కార్యకర్తల కుటుంబా లలో ఇటీవలే మరణించిన వారి కుటుంబ సభ్యుల చిత్రపటాలకి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యుల కు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, యూత్ & సోషల్ మీడియా నాయకులు, పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

అక్షరశక్తి, నర్సంపేట: పట్టణంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.17,650 నగదుతోపాటు ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచా రంతో పోలీసులు ఈ దాడులు చేపట్టినట్లు తెలిసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కురుమ సంఘం భవనం ప్రారంభం



అక్షరశక్తి, నర్సంపేట: మండ లంలోని గురజాల గ్రామంలో కురుమ కుల సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాల అభివృద్ధికి, సామాజిక ఐక్యతకు, ప్రజల సంక్షేమానికి సంఘ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో సంఘాల కార్యకలాపాలకు ఇలాంటి భవనాలు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కురుమ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్తగూడను కరువు మండలంగా ప్రకటించాలి

- **విద్యుత్ కోతలు ఎత్తివేయాలి: న్యూడెమోక్రసీ**



అక్షరశక్తి, కొత్తగూడ: కొత్తగూడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, విద్యుత్ కోతలను నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించి తహసీల్దా ర్‌కు, విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయంలో లైన్‌మన్ కృష్ణయ్యకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బుర్కా బుచ్చిరాములు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక రైతులు, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టి సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు, సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతోపాటు లోడ్ రిలీఫ్ విధానాన్ని ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీశైలం, పుల్లన్న, జిట్టబోయిన రామచంద్రు, గోగ్గెల రాంబాబు, రాజమల్లు, దేవేందర్, నర్సక్క, టి. ప్రభాకర్, నిర్మల, సోమయ్య, జంగ సదానందం, వెంకన్న, గుగ్గిళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, రాంసింగ్, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- **లైసెన్స్డ్ సర్వేయర్లకు కిట్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**









అక్షరశక్తి, వరంగల్:భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను, లైసెన్స్డ్ సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరే ట్‌లో డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లకు,గ్రామ పాలన అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్ట ర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ భూముల రీ సర్వే ఒక చారిత్రాత్మక మార్పు అని, భూ సమస్యల పరిష్కారానికి, భూ రికార్డుల ప్రక్షాళన కు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో రీ సర్వే కోసం జిల్లా లోని మొత్తం 70 గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు 21 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో 8 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని వివరించారు. మరో ఆరు గ్రామాల్లో 9(2) నోటీసులు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బృందాల్లో డిప్యూటీ తహసీల్దా ర్, లైసెన్స్డ్ సర్వేయర్లు, గ్రామ పరిపాలన అధికారులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా లైసెన్స్డ్ సర్వేయర్లకు కలెక్ట ర్ మెడికల్ కిట్ తో పాటు,గొడుగు,ప్యాడ్,తదితర 12 రకాల కిట్స్ బ్యాగులను పంపిణీ చేశారు. సర్వేయర్లు పూర్తి స్థాయిలో కృషి చేస్తూ, నిబంధనల ప్రకారం పార దర్శకంగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని జిల్లా కలె క్టర్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజ యలక్ష్మి,ఏ డి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివా సులు,లీడ్ బ్యాంక్ మేనేజర్ జీవన్, మరియు డిప్యూటి తహసీల్దార్లు, లైసెన్సు సర్వేయర్లు,గ్రామపాలన అధికా రులు పాల్గొన్నారు.

సమాజానికి సంస్కృతి అవసరం





అక్షరశక్తి, హనుమకొండ: సాంస్కృతిక కార్యక్రమాలు మన సమాజాన్ని ప్రభావితం చేస్తాయని ప్రముఖ వై ద్యురాలు డాక్టర్ వి. స్వరూప రాణి పేర్కొన్నారు. దేవి నవరాత్రులను పురస్కరించుకొని హనుమకొండ రామ్ నగర్ లోని భువనేశ్వరి మాత దేవాలయంలో, ఆలయ కమిటీ, శ్రీ వరసిద్ధి వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ నాట్యాచార్యులు బి.సుధీర్ రావు శిష్య బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన కార్యక్రమంలో డాక్టర్ స్వరూప రాణి అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ కళాకారులు అద్భుతంగా నాట్య రీతులను ప్రదర్శించి ఆహూతులు అందరిని పరవశింపజేశారని, నాట్య గురువు సుదీర్ రావు అంకితభావంతో శిక్షణ ఇస్తూ అనేకమంది ప్ర తిభగల నృత్య కళాకారులను తీర్చిదిద్దుతున్నారని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ప్రదర్శనలలో సుధీర్ రావు మరియు వారి శిష్యులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను కైవసం చేసుకోవడం అభి నందనీయం అన్నారు. వరసిద్ధి వినాయక భక్తమండ లి చైర్మన్ చాగర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సుధీర్ రావు శిష్యబృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలను ఇస్తూ మమ్మల్ని ఆనందంపజే స్తూ దేవీ నవరాత్రులను సుసంపన్నం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమం సమన్వయకర్త జి. విధుమౌళి మాట్లాడుతూ సుధీర్ రావు నాలుగు దశాబ్దాలుగా కళామతల్లి సేవకు అంకితమై విద్యార్థులలోని సృ జనాత్మకత ను వెలికితీస్తూ ఓరుగల్లు సాంస్కృతిక వై భవాన్ని జాతీయస్థాయిలో ఇనుమడింప చేస్తున్నారని, కళాకారులకు భువనేశ్వరి మాత సన్నిధిలో నృత్య ప్రదర్శన చేసే అవకాశం లభించడం గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ పక్షాన మరియు శ్రీ వరసిద్ధి వినాయక భక్తమండలి పక్షాన నాట్య గురువు సుధీర్ రావును సత్కరించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గట్టు సత్యనారాయణ కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, కళా భిమానులు ,మహిళా సోదరీమణులు, కళాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనగణన 2027 రెండవ దశ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

- **ఈ నెల 16, 17 తేదీలలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ**
- **జనగణనలో ప్రతి సమాచారం కీలకం - ఖచ్చితమైన గణాంకాలే సమర్థవంతమైన అభివృద్ధికి పునాది : జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



అక్షరశక్తి, వరంగల్: జనగణన2027 కార్యక్రమం లో భాగంగా రెండవ దశ అయిన జనాభా గణన (Population Enumeration) నిర్వహణపై ఛార్జ్ క్లర్కులు మరియు సాంకేతిక సహాయకులకు ఈ నెల 16, 17 తేదీలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమా నికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభి వృద్ధి ప్రణాళికలకు జనగణన కీలకమని, సమాచార సేకరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలనీ సూచించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా, నిష్పక్ష పాతంగా విధులు నిర్వహించాలనీ, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను రూపొందిస్తాయని అన్నారు. ప్రజల నుండి సేకరించే ప్రతి సమాచారం ఖచ్చితంగా, నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో జనాభా గణన ప్రక్రియ, సమాచార నమోదు విధానం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కూలంకషంగా అవగాహన కల్పించనున్న ట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య ప్రణాళిక అధికారి పి. చంద్రకళ గారు మరియు సూపరింటెండెం ట్ Ch. సతీష్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా పలువురు ఎనిమరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

- రేవంత్ రెడ్డికి విద్యుత్‌పై విజన్ లేదు
- వ్యవసాయంపై అవగాహన లేదు
- కేసీఆర్ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరా
- కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



అక్షరశక్తి, పరకాల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం పరకాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్ రంగంపై స్పష్టమైన విజన్ లేదని, వ్యవసాయంపై కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. ఒకవైపు కరెంటు కోతలు, మరోవైపు విద్యుత్ బిల్లుల భారంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతోపాటు పరకాల నియోజక వర్గంలో సంగెం మండలంలోని నల్లబెల్లి, గవిచర్ల, దామెర మండలంలోని ఊరుగొండ, కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ, పరకాల మండలంలోని నాగారం, నడికుడ మండలంలోని వరికోల్ ప్రాంతాల్లో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. చెక్‌డ్యాంల నిర్మాణంతో సాగునీటి వసతుల మెరుగుదలకు కృషి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహిస్తే, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంటలు వేయవద్దనే పరిస్థితులను కల్పిస్తోందని విమర్శించారు.

నీళ్లున్నా.. పంటలు ఎండుతున్నాయి..

కన్నెపల్లిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ మోటార్లు నడపకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని ఆరోపించారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఏర్పడిన కృత్రిమ కరువని ధ్వజమెత్తారు. ఎల్‌నినో, కొవిడ్ వంటి విపత్కర పరిస్థితుల కంటే కాంగ్రెస్ పాలన రైతులకు ప్రమాదకరంగా మారిందని విమర్శించారు.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచాలి..

రాష్ట్రంలో విద్యుత్ కోతలను తక్షణమే నివారించి, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని పెంచి విద్యుత్ అవసరాలను తీర్చాలని సూచించారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ లక్ష్యమని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. విద్యుత్ రంగంపై దృష్టి సారించకుండా రాజకీయ విమర్శలు, ప్రచారానికే పరిమితమవుతున్నారని ఆరోపించారు.

రూ.5,420 కోట్ల భారం ప్రజలపై ఎందుకు..

పండుగ వేళ ప్రజలకు శుభవార్త చెప్పాల్సిన ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పెంపుతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు చెరువుల్లో నీళ్లు లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5,420 కోట్ల విద్యుత్ బిల్లుల భారాన్ని వినియోగదారులపై మోపే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, విద్యుత్ కోతలను నివారించి ప్రజలపై అదనపు బిల్లుల భారం పడకుండా చర్యలు తీసుకోవాలని చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఎడ్యుకేషన్‌కు డీమ్డ్ యూనివర్సిటీ హోదా



అక్షరశక్తి, హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఎస్ఆర్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎస్ఆర్ఏహెచ్ఈ)కు భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం డీమ్డ్‌టుబి యూనివర్సిటీ హోదా మంజూరైందని ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్, ఎస్ఆర్ఏహెచ్ఈ చాన్సలర్ ఎ. వరదా రెడ్డి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతికత, జీవశాస్త్రాలు, ఆరోగ్య సంరక్షణ, మానవీయ శాస్త్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, పరిశోధనలకు తమ విశ్వవిద్యాలయం కేంద్రంగా ఎదగనుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని టీహబ్, ఆదిభట్ల ఏరోస్పేస్ పరిశ్రమలు, జీనోమ్ వ్యాలీ వంటి సంస్థలతో అనుసంధానమై నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. కృత్రిమ మేధ, సెమీకండక్టర్ రూపకల్పన, క్వాంటం కంప్యూటింగ్, అధునాతన రోబోటిక్స్, డిజిటల్ ఆరోగ్య సంరక్షణ వంటి కీలక రంగాలకు విశ్వవిద్యాలయంలో ప్రాధాన్యం ఉంటుందని వరదా రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్‌ను జీవశాస్త్రాలతో అనుసంధానిస్తూ కృత్రిమ మేధ ఆధారిత వ్యాధి నిర్ధారణ, జీవ సమాచార శాస్త్రం, రోబోటిక్ శస్త్రచికిత్స శిక్షణ వంటి అంశాల్లో వినూత్న విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా విధానం-2020కు అనుగుణంగా విద్యార్థులకు తరగతి గది బోధనతోపాటు పరిశ్రమల ప్రాజెక్టులు, శిక్షణ, ఔత్సాహిక పారిశ్రామిక కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు కల్పిస్తామన్నారు. సాంకేతిక విద్యతోపాటు మానవీయ శాస్త్రాలు, సమాజ శాస్త్రం, భారతీయ సాంస్కృతిక వారసత్వం, నైతిక విలువలను సమన్వయం చేసి సామాజిక బాధ్యత కలిగిన నిపుణులను తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఐదు దశాబ్దాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 200కు పైగా విద్యాసంస్థలను స్థాపించిన ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటైందని వరదా రెడ్డి తెలిపారు. వరంగల్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీ జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ చట్రంలో వరుసగా నాలుగేళ్లు దేశంలోని అత్యుత్తమ 100 ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో స్థానం సాధించిందని పేర్కొన్నారు. ఆ సంస్థకు చెందిన సాంకేతిక వ్యాపార ఇంక్యుబేటర్ 170కు పైగా నూతన సంస్థలకు సహకారం అందించిందన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి దాయరలో, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఎస్ఆర్ఏహెచ్ఈ ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రో చాన్సలర్ ఎ. మధుకర్ రెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ వి. మహేష్, డీన్ ఆపరేషన్స్ అండ్ గ్రోత్ డాక్టర్ ఎ. అర్చన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలి



అక్షరశక్తి, కాజీపేట: బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి డిమాండ్ చేశారు. శుక్రవారం కాజీపేట మండలం మడికొండలో గోపనబోయిన నరసమ్మ అధ్యక్షతన నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ జనాభా లెక్కలు సేకరించకపోవడం వల్ల ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 56 శాతం రిజర్వేషన్లు, బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రైవేటు రంగంలోనూ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గోపనబోయిన సాంబయ్య, నరేష్, సురేష్, రజిత, తొర్రి మల్లయ్య, తొర్రి లచ్చమ్మ, తొలి రమేష్, తొర్రి కుమార్, రాధిక, అన్విత, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

1930కు ఫిర్యాదు చేయాలి: ఎస్పీ సంకీర్త్

అక్షరశక్తి, భూపాలపల్లి: విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన 'సైబర్ క్రైమ్-ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌పోర్డ్‌లు, వ్యక్తిగత ఫొటోలను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఆన్‌లైన్ పరిచయాలను గుడ్డిగా నమ్మకూడదని, అధిక లాభాల ఆశ చూపే ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సరేష్‌కుమార్, భూపాలపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శివకుమార్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరులో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

- బహుజనుల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు: ఎమ్మెల్యే మురళీనాయక్





అక్షరశక్తి, గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమా మురళీనాయక్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి, కులవృత్తుల అభివృద్ధి కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు హైదరాబాద్‌లో విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ భూమిపూజ చేశారని తెలిపారు. బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాంకుదోత్ సునీత, కొమ్మాలు నాయక్, విగ్రహ దాత బుడిగె సతీష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యాసరాఫత్‌కు బెస్ట్ క్యాడెట్ అవార్డు



అక్షరశక్తి, వరంగల్: స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ క్యాడెట్ ఎండీ యాసరాఫత్ బెస్ట్ క్యాడెట్ అవార్డు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు తెలిపారు. వరంగల్‌లోని 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక కమాండ్ ట్రైనింగ్ క్యాంప్-8లో బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్.ఎస్. రామదురై చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, కమాండ్, బహుళ నైపుణ్యాలు, డ్రోన్ శిక్షణతోపాటు ఆపద మిత్ర శిక్షణలో ప్రతిభ కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, సుబేదార్ మేజర్ రాజేష్ రామనాథ్, జేసీవో మగ్గం, సీనియర్ క్యాడెట్లు యాసరాఫత్‌ను అభినందించారు.

వర్సిటీ పరిరక్షణ అందరి బాధ్యత

అక్షరశక్తి, వరంగల్: కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధి, పరిరక్షణలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం సూచించారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, సామాజిక స్పృహతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్నవారు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలంటే అందరి సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో ఉద్యోగుల విధులు, బాధ్యతలు, పరస్పర సమన్వయం, వర్సిటీ పరిరక్షణపై చర్చించారు. కొత్తగూడెం ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ సమన్వయం చేశారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆయుష్ మిషన్‌లో 10 ఉద్యోగాలు

ఈ నెల 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

అక్షరశక్తి, ములుగు: జాతీయ ఆయుష్ మిషన్ కింద ములుగు జిల్లాలో 10 ఉద్యోగాలను పొరుగు సేవల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ సునీత తెలిపారు. నాలుగు ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు నెలకు రూ.40 వేలు, ఫార్మసిస్ట్‌కు రూ.15 వేలు, యోగా శిక్షకుడికి రూ.28 వేలు, మూడు బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల పోస్టులకు ఒక్కొక్కరికి రూ.15 వేల వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. సైకోసోషియల్ కౌన్సిలర్‌కు ఒక్కో సందర్శనకు రూ.500 చెల్లిస్తామని, ఏడాదికి కనీసం 200 సందర్శనలు ఉంటాయని తెలిపారు. 2026 జూలై 1 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలని, నిబంధనల ప్రకారం వయోపరిమితి సడలింపులు వర్తిస్తాయని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31 వరకు ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని ఆయుష్ విభాగానికి సమర్పించాలని సూచించారు. పోస్టుల అర్హతలు, ఇతర వివరాలకు www.mulugu.telangana.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలని కోరారు.

యక్షగాన కళాకారుడు అక్బర్‌కు సుద్దాల హనుమంతు అవార్డు



అక్షరశక్తి, పరకాల: గ్రామీణ జానపద కళలపై ప్రజల్లో ఆసక్తిని పెంపొందించేందుకు సుద్దాల హనుమంతు పేరుతో జాతీయ అవార్డులు అందిస్తున్నట్లు సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ తెలిపారు. 2010లో ట్రస్టును ఏర్పాటు చేసి అప్పటి నుంచి అవార్డులు అందిస్తున్నామని, ఇప్పటివరకు 15 మందికి ప్రదానం చేశామని చెప్పారు. 16వ అవార్డును పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన యక్షగాన కళాకారుడు మహమ్మద్ అక్బర్‌కు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అక్బర్‌తోపాటు ఓ అనువాదకురాలికి అవార్డులు అందజేస్తామన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు తన తండ్రి సుద్దాల హనుమంతు, తల్లి జానకమ్మ జానపద కళలు, పాటల ద్వారా విశేష కృషి చేశారని గుర్తుచేశారు. మారుమూల ప్రాంతాల్లోని కవులు, కళాకారులను పక్షపాతం లేకుండా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సకల కళల కళావేదిక రాష్ట్ర చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు, సుభాష్ చంద్రబోస్, గోరంట్ల బ్రదర్స్, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై షీ టీం అవగాహన

అక్షరశక్తి, భూపాలపల్లి: మహిళల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంపై కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ స్వప్నకుమారి, సభ్యులు మాట్లాడుతూ అపరిచితుల ఫోన్‌కాల్స్, సందేశాలు, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే షీ టీం నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే 1930కు, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయాలని సూచించారు.



కార్ల తయారీకి హైదరాబాద్ అనువైన ప్రాంతం

- **హ్యుందాయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం**
- **జహీరాబాద్ నిమ్‌జ్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం..**
- **4,276 ఉద్యోగాల కల్పనే లక్ష్యం**





అక్షరశక్తి, హైదరాబాద్: తెలంగాణలో కార్ల తయారీ పరిశ్రమ స్థాపనకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్‌ఎంఐఈ) ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో హెచ్‌ఎంఐఈ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యోన్ చో నేతృత్వంలోని బృందం శుక్రవారం సీఎంతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పారిశ్రామిక అవకాశాలు, రవాణా సదుపాయాలు, పెట్టుబడులకు అనుకూల పరిస్థితులను సీఎం వివరించారు. జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్‌జ్)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న సమగ్ర గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. 678 ఎకరాల్లో దశలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 4,276 ఉద్యోగాలు కల్పించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న కొన్ని నెలల్లో కేంద్రానికి శంకుస్థాపన చేసేందుకు సిద్ధమవుతున్నట్లు హ్యుందాయ్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

తెలంగాణ భౌగోళికంగా దేశానికి మధ్యలో ఉండటంతోపాటు హైదరాబాద్ కాస్మోపాలిటన్ నగరంగా, సురక్షితమైన, నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రహదారులు, విమాన, రైలు మార్గాల ద్వారా బలమైన రవాణా వ్యవస్థ, ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్లు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్తులో ఓడరేవులతో హైస్పీడ్ రవాణా అనుసంధానాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలు కూడా రాష్ట్రానికి అనుకూలమన్నారు. పెరిఅర్బన్ రీజియన్ (ఫ్యూర్) వంటి ప్రణాళికాబద్ధమైన ప్రాంతీయ అభివృద్ధి నమూనాలతో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

హైదరాబాద్ హైటెక్ సిటీలో ఇప్పటికే హ్యుందాయ్ ఇంజినీరింగ్ కేంద్రం అధునాతన వాహనాల పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు సేవలందిస్తోంది. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న కొత్త కేంద్రం, భారీ వాహన పరీక్షా సదుపాయాలు వాహనాల పనితీరు పరీక్షలు, ధ్రువీకరణ, ఇంజినీరింగ్ ప్రక్రియల మెరుగుదలకు కీలకంగా మారనున్నాయి. 2024లో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా తెలంగాణ ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరపగా, 2025 జూన్‌లో ఈ ఆర్ అండ్ డీ కేంద్రానికి రాష్ట్ర మంత్రి వర్గ పారిశ్రామిక, పెట్టుబడుల ప్రోత్సాహక ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచస్థాయి సదుపాయాలతో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించిన సీఎం, 2026లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హ్యుందాయ్ నాయకత్వ బృందాన్ని ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని కొనసాగిస్తామని చాంగ్యోన్ చో తెలిపారు. సమావేశంలో సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

- **కలుషితం లేని ఆహారం అందరికీ అందాలి**
- **మహిళా రైతు సరోజనకు ఉత్తమ రైతు అవార్డు అందజేసిన దాస్యం వినయ్‌భాస్కర్**



అక్షరశక్తి, హనుమకొండ: వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ప్రజలందరికీ నాణ్యమైన, కలుషితం లేని ఆహారాన్ని అందించేందుకు రైతులు, ప్రభుత్వాలు చొరవ చూపాలని సూచించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా శుక్రవారం సోమిడిలో ఎంఏజేఏఆర్‌సీ ఏషియా సంస్థ అధ్యక్షుడు కుమ్మరి క్రిష్ణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా రైతు పాలడుగుల సరోజనకు ఉత్తమ రైతు అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు. ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ఆకులతో విస్తరాకులు తయారు చేసే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ రసాయనాలతో కూడిన ఆహార పదార్థాల వినియోగం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అన్నారు. రసాయనాల వినియోగం తగ్గించి, నాణ్యమైన ఆహార ఉత్పత్తులపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో మహిళలు పురుషులతో సమానంగా కష్టపడుతూ రాణిస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న సరోజన అందుకు నిదర్శనమని కొనియాడారు. ఎంఏజేఏఆర్‌సీ ఏషియా సంస్థ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుమ్మరి క్రిష్ణాకర్ సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేష్, డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, కుమ్మరి రాజేందర్, సుంచు రఘురాం, మల్లేష్, బస్వ యాదగిరి, సుంచు అశోక్, రాజ్‌కుమార్, ప్రభాకర్, శ్రీనివాస్, విల్సన్, చార్లెస్, అనిత, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ సమస్యలు

- **ప్రజలకు తప్పని తిప్పలు**
- **రెండు రోజులుగా నిలిచిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ..**
- **స్లాట్ల బుకింగ్‌లోనూ ఇబ్బందులు**



అక్షరశక్తి, వరంగల్: వరంగల్ జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గత రెండు రోజులుగా సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో భూముల రిజిస్ట్రేషన్లు, వివాహ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోంది.

స్లాట్ల బుకింగ్‌లో అవస్థలు

రిజిస్ట్రేషన్ల కోసం ముందుగా స్లాట్లు బుక్ చేసుకోవాల్సి ఉండగా, సాంకేతిక సమస్యల కారణంగా ఆ ప్రక్రియ సజావుగా సాగడం లేదు. దీంతో కార్యాలయాలకు వచ్చిన ప్రజలు తమ పనులు పూర్తి చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వేచి చూసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో కొందరు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ప్రజలు ప్రయాణ ఖర్చులతోపాటు విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. అవసరమైన పనులు సమయానికి పూర్తికాకపోవడంతో ఆర్థికంగా, వ్యక్తిగతంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండో రోజు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సర్వర్ సమస్యలను పరిష్కరించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా సాంకేతిక లోపాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎన్‌ఐటీ వరంగల్‌లో పీఎం వికాస్



అక్షరశక్తి, వరంగల్:

మైనారిటీ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం వికాస్ (ప్రధానమంత్రి విరాసత్ కా సంపర్ధన్) పథకం కింద వరంగల్‌లోని జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్‌ఐటీ)లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. పదో తరగతి పూర్తిచేసిన వారు, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అవకాశం ఉంది. మూడు నుంచి నాలుగు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో శిక్షణతో పాటు వసతి, భోజనం, స్టైపెండ్ సదుపాయాలు కల్పించనున్నారు.

ఉపాధి నైపుణ్యాలే లక్ష్యంగా..

మైనారిటీ వర్గాలకు చెందిన యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించడం, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం పీఎం వికాస్ పథకం ప్రధాన ఉద్దేశం. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా యువత ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడనుంది. ఈ కార్యక్రమాన్ని ఎన్‌ఐటీ వరంగల్‌లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు.

600 మందికి శిక్షణ.. సర్టిఫికెట్లు

ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 600 మంది విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోర్సు వ్యవధి మూడు నుంచి నాలుగు నెలలు ఉంటుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి సంబంధిత సర్టిఫికెట్లు అందజేస్తారు. దీంతో ఎన్‌సీవీటీ నిబంధనలకు అనుగుణంగా ధ్రువీకరణ పొందిన కోర్సుల ద్వారా విద్యార్థులకు నైపుణ్య గుర్తింపు లభించనుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు

ఆసక్తిగల అభ్యర్థులు కింది లింక్ ద్వారా దరఖాస్తు వివరాలను పరిశీలించవచ్చు: దరఖాస్తు లింక్: https://forms.gle/KKvdjnUxnz6eDvDa9. నవంబర్ 2, 2026 నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. ఈ తేదీ లోపు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

మైనారిటీ యువతకు మంచి అవకాశం

సాంకేతిక విద్యలో ఆసక్తి ఉన్న, ఆర్థిక ఇబ్బందుల తో నైపుణ్య శిక్షణ పొందలేకపోతున్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది. ఉచిత వసతి, భోజనం, స్టైపెండ్‌తోపాటు ఉద్యోగ, స్వయం ఉపాధి మార్గదర్శకత్వం అందుబాటులో ఉండటంతో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ శిక్షణ కో ఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ పి సుభాష్ చంద్రబోస్(అసోసియేట్ డీన్ R & D) మరియు ప్రొఫెసర్ సోనవానే శిరీష్(డీన్ R & D) వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది, వివరాలకు ఈ సంబర్లను సంప్రదించగలరు. 9948063593, 9393063053, 9963640386. మెయిల్. pmvikas@nitw.ac.inకూడా సంప్రదించగలరు.

పీఎం వికాస్ పథకం కింద ఉచితంగా కోర్సులు

- మైనారిటీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ
- పదో తరగతి ఆపై చదివిన వారికి అవకాశం
- టెక్నీషియన్ సీఎన్‌సీ మెషిన్స్(మిల్లింగ్ అండ్ లేత్), జూనియర్ డిజైనర్ క్యాడ్ క్యామ్, జూనియర్ టెక్నీషియన్ వెల్డింగ్, టెక్నీషియన్ మల్టీ స్కిల్, కన్స్యూమబుల్ డ్యూరబుల్‌లో శిక్షణ
- 600 మందికి ప్రవేశాలు.. నెలకు రూ.1,000 స్టైపెండ్
- నిట్‌లోనే హాస్టల్, భోజనం ఉచితం..
- ఉద్యోగ, స్వయం ఉపాధికి ప్రోత్సాహం









ప్రొఫెసర్ పి సుభాష్ చంద్ర బోస్



ప్రొఫెసర్ శిరీష్ సోనవానే హరి

స్టైపెండ్, వసతి ఉచితం

శిక్షణ కాలంలో విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున స్టైపెండ్ అందించనున్నారు. హాస్టల్ వసతి, భోజన సదుపాయాలను ఉచితంగా కల్పించనున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత కూడా ఉద్యోగం, ఉపాధి పొందడానికి రెండు నెలలపాటు స్టైపెండ్ అందించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన ఖచ్చితమైన అర్హతలు, చెల్లింపు నిబంధనలను కింద తెలిపిన నంబర్‌లో సంప్రదించవచ్చు.

ఉద్యోగం.. స్వయం ఉపాధికి చేయూత

కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా సంస్థ సహకారం అందించనుంది. పరిశ్రమల్లో ఉద్యోగాల కోసం అవసరమైన మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ సహకారం కల్పించనున్నారు. సొంతంగా వ్యాపారం లేదా సాంకేతిక సేవల కేంద్రాన్ని ప్రారంభించాలనుకునే వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలపై అవగాహన కల్పించనున్నారు. తద్వారా ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి పొందేందుకు కూడా యువతకు మార్గం సుగమం కానుంది.

ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన మైనారిటీ(క్రిస్టియన్, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మొదలగు మైనారిటీలు.) విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. 18 నుంచి 45 ఏళ్ల వయస్సు గలవారు అర్హులు. దివ్యాంగులకు మూడు శాతం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 15 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలు, వయస్సు, ఇతర ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి.

సంప్రదించాల్సిన నంబర్లు

9948063593,
9393063053,
9963640386.

ఈ శిక్షణ కార్యక్రమంలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నాలుగు ప్రధాన విభాగాల్లో కోర్సులను అందించనున్నారు. టెక్నీషియన్ కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సీఎన్‌సీ) మిషనింగ్ శిక్షణ, జూనియర్ టెక్నీషియన్ వెల్డింగ్, జూనియర్ డిజైనర్ (క్యాడ్/క్యామ్), టెక్నీషియన్ మల్టీ స్కిల్లింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్ (AC, refrigerator, Water purifier మొదలగు)వంటి విభాగాల్లో శిక్షణ అందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. యంత్రాల నిర్వహణ(టర్నింగ్, మిల్లింగ్ యంత్రాలపై), కంప్యూటర్ ఆధారిత డిజైనింగ్, వెల్డింగ్, ఇతర సాంకేతిక పనులకు అవసరమైన ప్రాయోగిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించనున్నారు. పరిశ్రమల్లో పనిచేసేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

నాలుగు ప్రధాన కోర్సులు



Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.